హోమీ వాడియా
సమర్పించు
బసంత్-వాడియా బ్రదర్స్
వారి..
పూర్తి పంచరంగుల
చిత్రం.
సంపూర్ణ
రామాయణం
తెలుగు
మాటలు-పాటలు: దర్శకుడు:
సంగీతం

సంపూర్ణ రామాయణము

-: కథాసంగ్రహము :-

భారత సంస్కృతీమహాసాగరంలో మహోన్నత కావ్యమీ సంపూర్ణ రామాయణము. ధర్మస్వరూపుడైన శ్రీరామచంద్రుని గాథను తెలియనివారెవ్వరూ వుండరు.

రామాయణము అంటే ఆబాలగోపాలానికీ కంఠోపాఠమే! ఈ పుణ్యచరిత్రను ఎన్నిసార్లు విన్నా, చదివినా, చూసినా తనివితీరదు.

మేం నిర్మించిన రామాయణం రామలక్ష్మణులను విశ్వామిత్రుడు యాగరక్షణకు తీసుకొని వెళ్ళడంతో ప్రారంభమవుతుంది. ఈచిత్రంలో శ్రవణమహర్షి కథ, శ్రవణుని మాతాపితలు దశరథమహారాజుకు శాపమిచ్చి చనిపోవుట, తాటకవధ, యాగరక్షణ, అహల్య శాపవిమోచనము. సీతాకళ్యాణము, పరశురాముని గర్వభంగము, మంథర మనోవ్యథ, రాముడు రాజ్యమునుతిరస్కరించి పితృవాక్య పరిపాలనకై కానలకేగుట, భరతుడు కైకను దూషించుట, పాదుకాపట్టాభిషేకము. సీతా, రామ లక్ష్మణుల పంచవటీ నివాసము. శూర్పణఖపరాభవము. మారీచవధ, సీతాపహరణము. జటాయువు వధ. రాముడు సీతకొరకు వెదకుట. కబంధ వధ. రామభక్త హనుమాన్ లక్ష్మణుని రక్షించుట. రామాంజనేయుల కలయిక, సుగ్రీవ మైత్రి, సప్త తాళభంజనము. హనుమంతుడు సీతకొరకు లంకకు వెళ్ళుట, రావ

ణుని పరాభవము. అశోకవన ధ్వంసము, లంకాదహనము, వారధి నిర్మించుట. అంగద రాయబారము, విభీషణుడు రాముని శరణుజొచ్చుట, లక్ష్మణుని మూర్ఛ, హనుమాన్ సంజీవి పర్వతము తెచ్చుట, రావణసంహారము. సీతామాత అగ్నిప్రవేశము. రాముని పట్టాభిషేకము. సీతమీద నిందను మోపుతూ తూలనాడిన చాకలివాని ఘట్టము, రాజ్య ప్రజల గురించి రాముడు సీతను పరిత్యజించుట. వాల్మీకి సీతను రక్షించుట. లవకుశుల జననము. వారి బాల్యచేష్టలు. తండ్రిపేరు చెప్పనందుకు లవకుశులు సీతను తూలనాడుట. లవకుశులు రాముని సన్నిధిలో రామాయణమును పాడుట. అశ్వమేధయాగము. రాముని అశ్వమేధయాగపుగుఱ్ఱమును లవకుశులు బంధించుట, లక్ష్మణునితో లవకుశులు యుద్ధము చేయుట, లవకుశులు ఆంజనేయుని లొంగతీసుకొని అతనితో ఆటలాడుతూ పరిహసించుట, ఆంజనేయుని బంధించుట, సీత ఆంజనేయుని విడిపించుట, శ్రీరాముడు కుమారులని తెలియక రణభూమిలో లవకుశులతో యుద్ధముచేయుట. వాల్మీకి వచ్చి ఆపుట, సీత లవకుశులను శ్రీరాముని కప్పగించుట. సీత రాముని వదలి భూగర్భములోనికిపోయి అవతారమును చాలించుట మొదలుగాగల ఘట్టములను వెండితెరపైచూచి ఆనందించండి. తప్పక చూడండి.

ఇట్లు,

బసంత్ పిక్చర్సు.

పాటలు

1. పాట

రచన : శ్రీ శ్రీ

పాడినవారు: ఘంటసాల, జానకి అండ్ కోరస్

ధరణీ దేవత శోషించెనుగా!
ఘోషించెనుగా అంబరమే!
అయోధ్య నేడు అరణ్యమాయె!
సమసిపోయెగా సంబరమే!

తండ్రి మాటనే పరిపాలించి!
రాముడయోధ్యను వదలెనుగా!
సింహాసనమును తిరస్కరించి!
కానల చేరగ కదలెనుగా!

రామా నీకథ అమరకావ్యమై!
కలకాలము భువి నిలుచునుగా!
మానవాళి నీ త్యాగ దీక్షనే!
వేయినోళ్లతో పొగడునుగా!

రఘురామా ఆగవా!

దావానలమై దహించె బాధా!
రఘురామా ఇటురావేలా!
దీనజనుల తిరిగి చూడవా!
పేదకనులె ద్రవించెగా! రఘురామా!
తీరెనుగా సింగారములన్ని!
వెలవెల పోయెను దీపములన్ని!
ఎవరి మహా పర్లోభమొ మంగళ
తోరణములు తెగిపోయెనుకాదా!
ఆశామయ రాగాలాపనలే
విషాద గీతిగ మారెనుగా! రఘురామా!
శుభమే లేదు నీవులేనిదే!
సుఖమే లేదు నీవులేనిదే!
అయోధ్యాపురి నివాసులంతా
అనాథులే అయిపోయినారులే!
ఆశారేఖలె హరించిపోయె!
అంధకారమే జీవితమూ!
రఘురామా! రఘురామా ఇటురావేలా!

2. పాట

రచన : శ్రీ శ్రీ

పాడినవారు: శ్రీనివాస్, ఈశ్వరి అండ్ కోరస్

ఓహో శ్రీరామా! ఓహో రామా! రామా!
హాయి, హాయిరె, హాయిరె. హాయి!
రామయ్య కృపతో వినవోయి! - ధరశూర గ్రణివే సుమా!
దయరాదా భగవాన్! - ఇపుడే దయరాదా భగవాన్!
నీ పేరే మధురమయా! - పేరె చాల మధురమయా!
అంతే లేనిదయా! - ఆది అంతు లేనిదయా!
ఓ ప్రభూ కావుమయా! - దయామయా కావుమయా!
నేడే నేడే మాకీశోభ నిండే!
ఒట్టు నను వదలకయా! - ఒట్టు ఒట్టు వదలకయా!
చుట్టమని ఎంచానయా! - చుట్టమని ఎంచామయా!
తిట్టి నను తరుమకయా! - తిట్టి తిట్టి తరుమకయా!
నేడే ఆనందగీతి రచించి! - ధరణీ అందించినది హారతీ!
పూలు వర్షించె ఆకాశమే! ॥ఇపుడే దయ॥
పాటలే మేమెరుగం! - మాటైనా ఎరుగం!
ఆచారమే ఎరుగం! - నిన్నె పూజించగా సమయమాయె!

ఇదే కలయంపి జల్లి! - ఇవే దీపాల తెచ్చి!
ఇదే చందనమే రాసి! - నిన్నే ధ్యానించగా తరుణమాయె!
జోడించి చేతుల నీ సన్నిధి! ఓ...
నిలిచినామోయి రామా సదా!
ఇపుడే దయరాదా భగవాన్!

3. పాట. రచన: శ్రీ శ్రీ; పాడినది: యల్. ఆర్. ఈశ్వరి.

పాటపాడె వనసీమ! - కోయిల యీపూట!
మాయమాయెనో రాదేమో - నేటి భాగ్య జీవనమే
కాదా వసంతమే - నాటిమాట సరికాదేమో ||పాటపాడె||

నీపయి ఆశకదా - నీకయి మనసు సదా
కామితమే చూపినదీ - నన్ను కనుమోయి సఖా
మధువులె నిండినవా - సుమతతి ప్రాణమిదా
తలచిన ప్రీతికదా - మనసునె దోచెకదా
అహాహ ప్రేయసినే - ప్రేయసినే ప్రేయసినే ||పాటపాడె||
నయన రాగమిదే - నీకయి దాచినదే
నరవర బాస యిదే - గుమగుమ వాసనలే
అహాహ రూపసినే - పండినది తొలివలపే
గుబ గుబ లాడెకదా - నామది ప్రాణసఖా
అహాహ రూపసినే - ప్రేయసినే ప్రేయసినే ||పాటపాడె||

4. పాట. రచన: శ్రీ శ్రీ; పాడినది: సుశీల

ఓ హో హో...హో...హో!
తందాన...తానాన...! - తందాన తానాన! - తందానా!
ఓ హో హో! హో! హో!!
రామ్ రామ్ రామ్!
మన జీవాలె పర్ణకుటీరం! - మన ప్రాణాలె పంచవటీయం

మది దాగున్న కోయిల ఏమంది - మోహనరామ్ మోహనరామ్ ||మన||
రామ దర్శనవేళ నే మధు - గీతి పాడితి హాయిగా
నూరుజన్మల పుణ్యసంపద - కలిగె జగమే మారగా
నేను పూజించు కమల దళమ్మే - మధు మాధుర్య కుంజతలమ్మే
చేరి విహరించు మధుకరి ఏమంది - మోహనరామ్ మోహనరామ్!
ఓ...మనజీవాలె పర్ణకుటీరం - మనప్రాణాలె పంచవటీయం
మదిదాగున్న కోయిల ఏమంది - మోహనరామ్ మోహనరామ్ ||మన||

5. పాట. రచన: శ్రీ శ్రీ; పాడినది: ఘంటసాల

సీతా! సీతా! సీతా! శూన్యమాయె
నాజీవితము ధరణీ జాతా సీతా! సీతా!!
హే జలధర హే దశదిశలారా!
వనులారా వనతరు లతలారా!
ప్రియా వియోగికి దయార్ద్రమతితో!
సహాయపడరా జాడ తెలుపరా!
ప్రాణములేని వనవృక్షములో
జీవనఫలమే లేదే సీతా సీతా!
నిరాశనిండిన రాముని గళము కరుణచేత గద్గదమాయే
అట లంకాపతి గగన వీధిలో సీతాదేవిని కొనిపోయే
సమయముచూచి ఆవిమానమును వదలి సీత నేలనుదూకే
తనరెక్కలపై సురక్షితముగా జటాయువామెను ధరజేర్చె!
సీతారక్షణ చేసినట్టి యాజటాయువు
రావణ ఖడ్గముచే రెక్క తెగి ఇలవ్రాలెను
వచ్చేప్రాణము పోయేప్రాణము రావణుడేగెను వినువీధి
రామనామమే జపించుచుండిన జటాయు గాంచెను రాఘవుడు!
సవిస్తరంగా జరిగిన ఘోరం జటాయువప్పుడు వినిపించె

అన్యాయాకృతిఅయిన రావణుడు దక్షిణదిశగా చనెననెను రామ
మరల సీత నన్వేషించుటకై అరిగిరి రాముడు లక్ష్మణుడు
వెనుకపాటుగావచ్చి కబంధుడు క్రూరదృష్టితో చూచే!
హస్తముతోను లాగి లక్ష్మణుని అకస్మాత్తుగా విసిరే!
ఆగ్రహమున శ్రీరామచంద్రుడు కబంధ వధ కావించే!
గగనమధ్యమున లక్ష్మణుడు గిరగిర తిరుగగ సాగే!
రామభక్త వీర హనుమానప్పుడు లక్ష్మణునీవడి కాపాడే!
యుగయుగాలుగా ఆంజనేయుడు రామ భక్తిపరుడు!
జన్మజన్మముల దాహముతీరా రాముని చెంతను చేరే! హేరామ్ శ్రీరామ్!
రామలక్ష్మణుల తాల్చి భుజాలా తన పర్వతమున కేగే!
వాలి భయమ్మున తూలిన సుగ్రీవుని పరిచయమొనరించే!
ఆంజనేయు నీ కారణమున సుగ్రీవునికే శుభమాయె!
ఏకబాణమున ఏడుతాలములు భంజనచేసెను రాఘవుడు!
వానరసైన్యము బయలుదేరెను రామమహిమ కొనియాడి!
ఆంజనేయుడు రామునివద్ద ఆనవాలొకటి కోరే!
హనుమంతునికీ రామచంద్రుడు అంగులీయకము నొసగే!
వెళ్ళు వెళ్ళు ఓ వీరాంజనేయా! సీతామాతను దర్శించు!

6. పాట. రచన: శ్రీ శ్రీ; పాడినది: సుశీల

ఓ....................
ఈగతిన్ తరించగన్ - దారిచూపవా!
దూరదేశవాసి హేదేవా! - శ్రీరామరాఘవా! ఆ! ||ఆ!దారిచూపవా||
ఓదార్చగా చెయిజాపవా! - బలియైతిగా శ్రమకో నాసఖా!
శరణంటి రావోయి ప్రాణావనా!
పదపూజల్ సదాభగవాన్ సేవనా!
ఈదూరాన నా దీనమది నిన్నె కోరి
వర్షించె నయనాశ్రుధార ! || ఓ! దారిచూపవా||

ఈరీతిగా దుఃఖించనా! - కృప రానేరాదా ధ్యానించగా ఆ!
తుఫానులో మునిగితేలేనయా! - శ్రమకోల్పించకాదా జగతియే ప్రియ
శుభదృష్టిగనవో ఆపదబాపరావో! -దయకోరె నీజానకి! ఓ...
దారిచూపవా! - దూరదేశవాసి హే దేవ!
శ్రీరామ రాఘవా! - దారిచూపవా!

7. పాట. రచన: శ్రీశ్రీ; పాడినవారు: ఘంటసాల అండ్ కోరస్

సీతావర రామచంద్ర జై జై! - ఓహో! ఓహో! ఓహో!
పవిత్ర మీ నామం రామ్ రామ్! - ప్రశస్త మీ నామం రామ్‌రామ్!
లోకపావన నామం - ఇదేగా స్వర్గధామం
ఒహో శ్రద్ధా! - శ్రద్ధాళువులై రండి
ఇక వారధి నిర్మించండీ! - శ్రీరాముని పేరే వింటే!
పర్వతమైనా తేలునుగా!
తుఫానులైనా ఆగవులే!!
అదే! ధగధగ మిలమిల - ప్రభూ కటాక్షం!
చీకటులన్నీ చీల్చునులే! - చీకటులన్నీ చీల్చునులే!
రా. రా. రా అంటే ఆదిశక్తి - మా.మా. మా అంటే ఆది ముక్తి
భవసాగర తరణాన - ఇదియేకద చక్కనియుక్తి
అణువే అయినా అదేరవి కవితారసమే సుధాఘని
అహా మర మర మర మరాజపంలో
దొంగ సహా ఒక మహా కవి! ||పవిత్ర||

8. పాట. రచన: శ్రీ శ్రీ; పాడినది: రామం అండ్ పార్టీ

మధురసఫలములు గాలిలో ఊగే!
మధురసఫలములు గాలిలో ఊగే!
పత్రాలచాయల బాలద్వయం ఆడే!
పత్రాలచాయల బాలద్వయం ఆడే!

సుఖదుఃఖాల ఒకటిగ నిలిచి! - సుఖదుఃఖాల ఒకటిగనిలిచి!
జీవనరాగం తీయగసాగే! - జీవనరాగం తీయగసాగే!
ఆశ్రమవాసుల కానంద మొసగే! - ఆశ్రమవాసుల కానంద మొసగే!
బాలకు లిరువురు వెలిగిరి కాదే! - బాలకు లిరువురు వెలిగిరి కాదే!
మధురసఫలములు గాలిలో ఊగే! - మధురసఫలములు గాలిలో ఊగే!

9. పాట. రచన: శ్రీ శ్రీ; పాడినది: సుశీల.

బాధలోపడి తూలితిని - నేనో సఖా!
మెరసెగా యెదలో దహించే - కోరికా! ||బాధ||
తేలియాడు జాలి నేడు! - ఏమియో!
కానబడదే కరుణయే! - ఈ సీమలో!
వణకెగా నావలెనె లతికా డోలికా! ||బాధ||
గరళమే అమృతసమంగా! - మ్రింగితీ!
జలమువీడిన దీన మీనము - నైతిని!
పేదతనమే భాగ్యహీనల!- దూతిక! ||బాధ||

10. పాట. రచన: శ్రీశ్రీ; పాడినవారు: జానకి అండ్ లతశ్రీ

శ్రీరామచంద్రుని చంద్రికళా! - బింబకళంక రేఖ కాంచారా!
నారీదుఃఖాశ్రువులు రచించిన - రామాయణమును మీరు వింటారా!
ఈచంద్రసూర్యులా అంగారోజ్వల
ఝుంకారాలను విననేలేరా!
ఇవిశ్లోకములా అత్యాచారముల - అగ్నిగీతమని యెంచండీ!
భారతసతి జానకి శోధనలోని! - సమధికశోకం తీరనిదే!
హేరామశుభంగా రామాయణమే!
కనదోయీ సంపూర్ణతయే - సంపూర్ణతయే!
భారత సతి సీతా శోకాజ్వాలా!
యుగపురుష పరీక్ష ఇదియేలా! నారీమణి దోషి అననేలా!

సతి పాతివ్రత్యాన్నె శంకించి! - పతి కోరి అగ్నిపాల్ చేయాలా!
నారీమణి శోకజ్వాలకే లేదా! - సఫలతలో సంపూర్ణతయే||
ఓ రామ రాజ్యశక నిర్మాతా! - ఒకమూఢునిమాటే విన్నావా!
భారత భవిష్య స్రష్ట్రినే!
వంచించి వనుల కంపించావా!
కవివాల్మీకి! ఇలకవరాదిక వాల్మీకి రచించిన!
కావ్యానికి పరిపూర్ణతయే!
పురుషులకేనీతి అనీతి భేదంలేదాయె!
స్త్రీజాతి పావనజీవనమే రగిలేనే
సంస్కృతి సభ్యతలకే స్థానం సడలేనే!
ఇపుడీ అగ్నిజ్వాలపై జగదంబా నిలిచేనే!
జ్వాలపై జగదంబా నిలిచేనే
జ్వాలపై జగదంబా నిలిచేనే!

11. పాట రచన: శ్రీ శ్రీ పాడినది; ఘంటసాల

ధన్యురాలివో సీతా మాతా!
ధాత్రికి నీవే ధ్రువతారా!
పతివ్రతల ఇతిహాసమే!
పావన గంగాజల ధారా!
వాల్మీకి కృత మహా కావ్యగత
స్వర్ణకథా పరిపూర్తి యిదే!
రసానుభూతికి పరాకాష్ఠ యిదే!
రామాయణ సంపూర్తి యిదే!
రామాయణ సంపూర్తి యిదే!
రామాయణ సంపూర్తియిదే!

తారాగణం

శ్రీ మహిపాల్	...	రాముడు
రాజ్ కుమార్	...	లక్ష్మణుడు
అనంత మరాఠే	...	భరతుడు
సుషిల్ కుమార్	...	లవుడు
డబ్బు	...	కుశుడు
ఉమాదత్	...	దశరధుడు
కుంభే	...	జనకుడు
బి.యం.వ్యాస్	...	రావణుడు
బద్రిప్రసాద్	...	వాల్మీకి
దల్ పత్	...	సుమంతుడు
పాల్ శర్మ	...	హనుమాన్
శ్రీమతి అనితాగుహా	...	సీత
అచలాసచ్ దేవ్	...	కౌసల్య
సులోచన	...	కైకేయి
లలితాపవర్	...	మంధర

టెక్నీషియన్సు

కథ	...	శ్రీ పండిట్ నరోత్తమదాస్
	...	శ్రీ ,, మధూర్
మాటలు, పాటలు	...	శ్రీ శ్రీ
తెలుగు రికార్డింగు	...	యం. బి. వాల్కే
డైలాగ్ డైరెక్షన్	...	యు. సరోజ
సంగీం	...	శ్రీ వసంత్ దేశాయి
		శ్రీ విజయభాస్కర్
ఆర్టు	...	శ్రీ కనుదేశాయి
ఎడిటింగ్	...	కమలాకర్
తెలుగు-సౌండ్ ఎడిటింగ్	...	యం. తాతయ్య
అసిస్టెంట్సు	...	కందస్వామి, విక్టర్
స్టూడియో, తెలుగువర్షన్	...	ఫిలిం సెంటర్, మద్రాస్

డైరెక్టర్: శ్రీ బాబుభాయి మిస్త్రి

నిర్మాత: బసంత్ పిక్చర్సు